క్లుప్తంగా

మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి

బెజ్జూర్: మండల ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని సర్పంచ్ కొట్రంగి శారద అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గోల్కొండ కాలనీలో నూతన చౌకధరల దుకాణాన్ని ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ప్రజలు ఇబ్బందులు పడకుండా రేషన్‌షాపు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. ఎంపీటీసీ పర్వీనా సుల్తానా, సీనియర్ అసిస్టెంట్ అచ్యుత్ రావు, బీఆర్‌ఎస్ నాయకులు దేవాజీ, భీమన్న, శంకర్, సంతోష్, రేషన్‌షాప్ డీలర్ శ్రావణి, తాజొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సమీక్షా సమావేశం

కెరమెరి: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఉదయం 11 గంటలకు సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి అధికారులతో పాటు ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు. ఈనెల 1న జరిగిన సమావేశంలో చర్చించిన అంశాలపై సమీక్ష ఉంటుందన్నారు.

నేడు రుణాలకు ఇంటర్వ్యూలు

పెంచికల్‌పేట్: మండల కేంద్రంలోని రైతువేదికలో మైనారిటీ, దివ్యాంగుల రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు శనివారం మధ్యాహ్నం ఒంటి గంటకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో గంగాసింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు సకాలంలో సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో రావాలని ఆయన సూచించారు.

సమాన హక్కులు కల్పించిన మహానుభావుడు

రెబ్బెన: రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలకు సమాన హక్కులు కల్పించిన మహానుభావుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ దేవేందర్ అన్నారు. గోలేటి టౌన్‌షిప్‌లోని జీఎం కార్యాలయంలో శుక్రవారం బాబా సాహెబ్ బీఆర్ అంబేద్కర్ 132వ జయంతి ఘనంగా నిర్వహించారు. ముందుగా కార్యాలయంలోని అంబేద్కర్ చిత్రపటానికి, కార్యాలయ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహానికి సింగరేణి అధికారులు, యూనియన్ల నాయకులు నివాళులర్పించారు. అనంతరం జీఎం మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా ప్రజలకు సమాన హక్కులు, బాధ్యతలు అప్పగించారన్నారు. వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మల్రాజు శ్రీనివాస్‌రావు, ఎస్‌వోటూజీఎం కేహెచ్‌ఎన్ గుప్తా, ఏజీఎం తిరుమల్‌రావు, డీజీఎం సివిల్ సతీశ్‌బాబు, డీవైపీఎం తిరుపతి, ఎస్టీ లైసన్ అధికారి శ్రీరాములు, ఎస్టీ యూనియన్ సభ్యులు మంగీలాల్, ఎస్సీ యూనియన్ నాయకులు అంబేద్కర్, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

రక్తదాన శిబిరానికి స్పందన

కాగజ్‌నగర్‌రూరల్: పట్టణ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ వైద్యవిధాన పరిషత్ బ్లడ్‌బ్యాంకు సహకారంతో పట్టణంలోని ఎల్లాగౌడ్ తోటలోని ప్రభుత్వ ఆస్పత్రిలో శుక్రవారం వైద్యశిబిరాన్ని నిర్వహించగా భారీ స్పందన లభించింది. వైద్యులు విద్యావతి, నవీద్‌అహ్మద్, వీణ, పద్మశాలి సంఘం నాయకులు రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. పద్మశాలి సేవా సంఘం నాయకులు వెంకటేశ్, సంపత్, సమ్మయ్య, రవికుమార్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

సాక్షి సినిమాలు

ఆసిఫాబాద్

కుమురంభీం	: రుద్రుడు

కాగజ్‌నగర్

వెంకటరమణ	: రుద్రుడు

\- ఆసిఫాబాద్‌అర్బన్

కూరగాయల ధరలు

కూరగాయలు	ధర(కిలో)
టమాటా	రూ.20
సిమ్లామిర్చి	80
దోసకాయ	60
చామగడ్డ	60
వంకాయ	40
బీరకాయ	60
కాకరకాయ	60
బెండకాయ	60
అలసంద	40
దొండకాయ	60
పచ్చిమిర్చి	50
పాలకూర	40
సొరకాయ	60
చిక్కుడు కాయ	30
గోబి(పూల్)	40
క్యాబేజి	40

-ఆసిఫాబాద్‌అర్బన్


కాగజ్‌నగర్‌రూరల్: కేక్ తినిపిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్


కాగజ్‌నగర్‌రూరల్: పూలమాల వేస్తున్న వైస్‌చైర్మన్ కృష్ణారావు


రెబ్బెన: గోలేటిలో విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు


దహెగాం: అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

ఘనంగా అంబేద్కర్ జయంతి


జిల్లా కేంద్రంలోని శిశుమందిర్‌లో..

ఆసిఫాబాద్: జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రామ్మోహన్ రావు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో డీటీ పోచయ్య, సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సంఘ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు కర్నాగౌడ్, సంఘం ప్రతినిధులు సదానందం, నాంపెల్లి శంకర్, రావుల మధూకర్, పుల్లూరి కిష్టయ్య, సిరాజ్‌ఉల్ హుక్, రాజేశ్వర్, హొక్టు, కమలాకర్ పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ..

అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని లుంబిని దీక్ష భూమి వద్ద ముస్లిం వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని జెడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్ రావు ప్రారంభించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు ఉబేద్‌బిన్ యాహియా, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రహమాన్, నాయకులు అహ్మద్‌బిన్ అబ్దుల్లా, సాజిద్, నిసార్, జావిద్, అహ్మద్, తాజ్, అఫ్సర్ పాల్గొన్నారు.

శిశుమందిర్‌లో..

జిల్లా కేంద్రంలోని సరస్వతి శిశుమందిర్‌లో అంబేద్కర్ జయంతి ఘనంగా జరుపుకున్నారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుండేటి కోటేశ్వర్ రావు, ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హమాలీ సంఘం ఆధ్వర్యంలో..

జిల్లా కేంద్రంలోని హమాలీ సంఘం ఆధ్వర్యంలో సంఘం కార్యాలయంలో బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అల్లూరి లోకేశ్, ముంజం శ్రీనివాస్‌తో పాటు కార్మికులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు సుధాకర్, పురన్, సంజీవ్, సందీప్, వెంకటేశం, దాదాజి, పెంటు, బాపు, మారుతి, శ్యాంరావు, రాజేశం, బిక్కు, రమేశ్, అశోక్, నాగేశ్ పాల్గొన్నారు.

కెరమెరి: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతీ ఒక్కరు నడవాలని ఎంపీపీ పెందోర్ మోతీరాం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు, దేవాపూర్, ఖైరీ, సాంగ్వి గ్రామ పంచాయతీల్లో అంబేద్కర్ 132వ జయంతి నిర్వహించారు. జెండా ఆవిష్కరించి బుద్ధవందనం ఆలపించారు. గౌతం, రమేశ్, విజయ్, మిలింద్, లక్ష్మీ, దత్తా, అంబాదాస్, తిరుపతి, రాజు, విష్ణు, వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

ఆసిఫాబాద్ మండలంలో..

ఆసిఫాబాద్‌రూరల్: రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 139వ జయంతిని శుక్రవారం మండలంలోని మోతుగూడ, అప్పపల్లి, బూర్గుడ, ఇదులావాడతో పాటు అన్ని గ్రామాల్లోని గ్రామ పంచాయతీల్లో నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు, సర్పంచ్‌లు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

పెంచికల్‌పేట్‌లో..

పెంచికల్‌పేట్: నవ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతిని మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పంచశీల జెండాలను ఆవిష్కరించారు. కొత్తగూడ యువజన సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. జెడ్పీటీసీ సముద్రాల సరిత, తహసీల్దార్ సరిత, ఎంపీడీవో గంగాసింగ్, ఎంపీటీసీ దూగుంట రాజన్న, సర్పంచ్ దుర్గం రాజన్న, సంఘం నాయకులు లహాన్‌రాజ్, సిరిపురం సదాశివ్, పాగిడె ఆశన్న, ప్రేమానందం, భక్తు రాంచందర్, సిరిపురం భీమయ్య, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రెబ్బెనలో..

రెబ్బెన: మండలంలోని అన్ని గ్రామాల్లో బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. గోలేటిలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో 132వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో భాగంగా ఎస్సై భూమేష్ మజ్జిగ పంపిణీ చేశారు. మండల కేంద్రంలో దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఉద్యోగులు, శాఖా గ్రంథాలయంలో సంబంధిత సిబ్బంది జయంతి ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో డెప్యూటీ తహసీల్దార్ పాల్గొన్నారు.

సిర్పూర్(టి): అంబేద్కర్ జయంతిని శుక్రవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని డోర్‌పల్లి గ్రామంలో ఎంపీపీ చునార్కర్ సువర్ణ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలకేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలోని అంబేద్కర్ భవన్‌లో అంబేద్కర్ సంఘం నాయకులు పంచశీల జెండా ఆవిష్కరించారు.

దహెగాంలో..

దహెగాం: మండలంలోని బీబ్రా, పీపీరావు కాలనీ, ఇట్యాల, కోత్మీర్ తదితర గ్రామాల్లో శుక్రవారం అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి జెడ్పీటీసీ రామారావు పూలమాల వేసి నివాళులర్పించారు.

చింతలమానెపల్లిలో..

చింతలమానెపల్లి: మండల కేంద్రంతో పాటు మండలంలోని బాలజీఅనుకోడ, బాబాసాగర్, గంగాపూర్, రణవెల్లి, భూరేపల్లి, రుద్రాపూర్, తదితర గ్రామాల్లో శుక్రవారం అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి మహార్ సంఘం నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఎస్సై విజయ్‌కుమార్, పంచశీల్ యూత్ అధ్యక్షుడు కామ్రె మురళీధర్, దివాకర్, నరేందర్, తిరుపతి, సురేష్, శంకర్ పాల్గొన్నారు.

కౌటాలలో..

కౌటాల: అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని కౌటాల సర్పంచ్ వొజ్జల మౌనిశ్ అన్నారు. శుక్రవారం మండలంలో అంబేద్కర్ 132వ జయంతిని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాలి సంఘం ఆధ్వర్యంలో స్థానిక మాలి సంఘం భవనంలో, స్థానిక తహసీల్దార్ కార్యాలయం, ఎంఈవో కార్యాలయంలో జయంతిని ఘనంగా నిర్వహించారు. మండలంలోని ముత్తంపేట్, గుడ్లబోరి, సదాశివపేట, భాలేపల్లి, వీర్దండి, తాటినగర్, పార్డీ, తలోడి, యాపలగూడ, గుండాయిపేట, కౌటాల, బోదంపల్లి, కనికి, తదితర గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు మహార్ నాయకులు పూలమాలలు జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో జెడ్పీటీసీ డొంగ్రే అనూష, ఎంపీటీసీ దుర్గం మోతిరాం, వసంత్‌రావ్, సర్పంచులు మెర్పల్లి సునంద, శ్రీనివాస్, సోమయ్య, కుశబ్‌రావు, రేణుక, సునీత, మహార్ సంఘం నాయకులు పులబోగి బండురావు, దుర్గం జానకీరావ్, పాపయ్య, రావుజీ, విశ్వనాథ్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.


కెరమెరి: బుద్ధవందనం ఆలపిస్తున్న అంబేద్కర్‌వాదులు

కాగజ్‌నగర్ మండలంలో..

కాగజ్‌నగర్‌రూరల్: అంబేద్కర్ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి జెడ్పీ వైస్‌చైర్మన్ కోనేరు కృష్ణారావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కాసం శ్రీనివాస్ పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్, బీజేపీ నాయకుడు పాల్వాయి హరీశ్‌బాబు, టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు గుల్లపెల్లి ఆనంద్, ఎస్సీ, ఎస్టీ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడిచరణ్‌దాస్, బీఎస్పీ నాయకుడు అర్షద్ హుస్సేన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రావి శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో జయంతి ఘనంగా నిర్వహించారు.


కౌటాల గ్రామ పంచాయతీ కార్యాలయంలో..


ఆసిఫాబాద్: మజ్జిగ పంపిణీ చేస్తున్న అరిగెల నాగేశ్వర్ రావు


కౌటాల: పూజలు చేస్తున్న మహార్ కులస్తులు


పెంచికల్‌పేట్: అగర్‌గూడలో జయంతి వేడుకలు


జిల్లా కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో..


రెబ్బెన: తహసీల్దార్ కార్యాలయంలో..


చింతలమానెపల్లి: వేడుకల్లో పాల్గొన్న నాయకులు


సిర్పూర్ (టి): నివాళులర్పిస్తున్న ఎంపీపీ చునార్కర్ సువర్ణ


ఆసిఫాబాద్: జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో..


ఆసిఫాబాద్‌రూరల్: అప్పపల్లిలో నివాళులర్పిస్తున్న నాయకులు


రెబ్బెన: కొండపల్లి పంచాయతీ కార్యాలయంలో..


వాంకిడిలో నిర్వహిస్తున్న శోభాయాత్ర

కోర్టు ఆవరణలో జయంతి ఉత్సవాలు

ఆసిఫాబాద్‌అర్బన్: భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కేంద్రంలోని కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్, డిస్ట్రిక్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి రవీంద్రశర్మ, సీనియర్ సివిల్ జడ్జి, డిస్ట్రిక్ లీగల్ సర్వీసు అథారిటీ సెక్రటరీ వెంకటేశ్వరు, ప్రిన్సిపల్ జ్యుడీషియల్ మినిస్ట్రేస్ ఉమామహేశ్వర్‌లు హాజరయ్యారు. జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భోనగిరి సతీష్‌బాబు, ప్రభుత్వ న్యాయవాది దీపక్‌రావు, సీనియర్ న్యాయవాదులు సురేష్ పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న ప్రధాన న్యాయమూర్తి రవీంద్రశర్మ

వైద్య శిబిరానికి స్పందన

కౌటాల: అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో నిర్వహించిన ఉచితవైద్య శిబిరానికి భారీ స్పందన లభించింది. వైద్యశిబిరాన్ని సర్పంచ్ వొజ్జల మౌనిశ్ ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఉచితవైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. వైద్యురాలు నవ్యశ్రీ ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా వైద్యపరీక్షలు చేసి మందులు అందించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ తిరుపతి, ఆర్‌ఎంపీ పీఎంపీల సంఘం మండల అధ్యక్షుడు రాజేశ్వర్, మహార్ సంఘం మండల అధ్యక్షుడు దుర్గం జానకీరావ్, నాయకులు శ్రీనివాస్, బాపు, సంతోష్, పత్రు తదితరులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ మండలంలో..

కాగజ్‌నగర్‌రూరల్: మండలంలోని చింతగూడ కోయవాగులో శుక్రవారం ప్రజాబంధు ఫౌండేషన్, ప్రజాలైఫ్‌కేర్ ఆస్పత్రి సంయుక్తంగా నిర్వహించిన మెగా వైద్యశిబిరానికి భారీ స్పందన లభించింది. శిబిరంలో ఎముకల వైద్యనిపుణులు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు, జనరల్ సర్జన్ డాక్టర్ మల్లికార్జున్, జనరల్ ఫిజిషియన్ సాయి వివేక్, స్త్రీ వైద్యనిపుణులు వీణ, చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణులు హారిక, డీఎంవో లోకేశ్‌లు వైద్యపరీక్షలు నిర్వహించారు. సుమారు 500 మంది రోగులకు రక్తపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.


రోగులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ నవ్యశ్రీ

విద్యుత్ సరఫరాలో అంతరాయం

కౌటాల: మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో చీపురుదుబ్బ ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా ఆరు రోజుల పాటు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ రవీందర్ శుక్రవారం తెలిపారు. ఈనెల 15 నుంచి 20వ తేదీ వరకు యాపలగూడ, కోయగూడ, గురుడుపేట, కన్నెపల్లి, పాత కన్నెపల్లి, చిపురుదుబ్బ, బోదంపల్లి గ్రామాలకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

దహెగాం: మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ రవీందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. సబ్‌స్టేషన్ పరిధిలోని ఆయా గ్రామాల్లోని వినియోగదారులు సహకరించాలని కోరారు.

గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలి


క్రీడా పోటీలు ప్రారంభిస్తున్న సర్పంచ్ సునంద

కౌటాల: గ్రామీణ యువత క్రీడల పోటీల్లో రాణించాలని గురుడుపేట సర్పంచ్ మెర్పల్లి సునంద అన్నారు. అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని యాపలగూడ గ్రామంలో స్థానిక యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన జీపీ లెవల్ స్మారక క్రికెట్ టోర్నమెంట్‌ను ఆమె శుక్రవారం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ యువత చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ. 20వేలు, ద్వితీయ బహుమతి రూ.10వేలు అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉప సర్పంచ్ సుజాత, రైతుబంధు సమితి మండల కన్వీనర్ బ్రహ్మయ్య, మాజీ ఎంపీపీ గంగారం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సదాశివ్, స్థానిక ఫాదర్ సతీష్, నాయకులు ఆగయ్య, ధర్మయ్య, నిరంజన్, లహన్సు, రావుజీ, విశ్వనాథ్, నారాయణ, నిర్వాహకులు రాజ్‌కుమార్, రాకేష్, కవిదాస్, శ్రీకాంత్, సతీష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఆసిఫాబాద్‌రూరల్: మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల సంక్షేమ పాఠశాలల్లో ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు గురుకులాల కన్వీనర్ వెంకటప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6 నుంచి 8వ తరగతి వరకు, ఇంటర్, డిగ్రీలో ప్రవేశం పొందేందుకు ఈ నెల 20 తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మే 10న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని వెల్లడించారు.

మానవహక్కుల అసోసియేషన్‌లో చోటు

కాగజ్‌నగర్‌రూరల్: కాగజ్‌నగర్ పట్టణానికి చెందిన ఎండీ తాజుద్దీన్‌కు ఇండియన్ మానవ హక్కుల అసోసియేషన్‌లో చోటు దక్కింది. సిర్పూర్ కాగజ్‌నగర్ ఇన్‌చార్జిగా ఆయనను నియమిస్తూ ఇండియన్ మానవ హక్కుల అసోసియేషన్ పదాధికారులు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.